సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 295 పేజీలు: 6 సోమవారం 10-3-2025 వెల: 5/రూ -



# పంచాయతీరాజ్ ప్రక్షాళన!

## వ్యవస్థలన్నీ ఒకే గొడుగు కిందకు..

## మొదటిసారిగా సంస్కరణల బాట

## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ

## ఉద్యోగ సంఘాలు, భాగస్వాములతో చర్చలు

అమరావతి : పంచాయతీరాజ్ శాఖ ప్రక్షాళనకు మొదటి అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఆ శాఖను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆ శాఖకు సంబంధించిన వ్యవస్థలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి గ్రామీణులకు విస్తృతంగా సేవలందించాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ నిపుణులతో సంప్రదించిన ఉపముఖ్యమంత్రి.. అన్నిటినీ ఒక చోటకు తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 22న డివిజనల్ అభివృద్ధి అధికారులు (డీఎల్‌డీవోలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), జిల్లా పంచాయతీ అధికారులు (డీపీవోలు), ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారులు (డిప్యూటీ సీఈవోలు), డివిజినల్ పంచాయతీ అధికారులు (డీఎల్‌పీవోలు), విస్తరణ అధికారుల (పీఆర్-ఆర్‌డీ ఈవోలు) ఉద్యోగ సంఘా లు, పంచాయతీరాజ్ అసోషియేషన్ జేఏసీ నేతలతో తాడేపల్లి కార్యాలయంలో కమిషనర్ కృష్ణతేజ, ఉపముఖ్యమంత్రి

# బీసీలకు పెద్దపీట!

- ఒక ఎస్సీకి అవకాశం
- బీటీ నాయుడు, బీద రవిచంద్ర,
- కావలి గ్రీష్మలకు టికెట్లు ఖరారు
- ఉత్తరాంధ్ర, కోస్తా, సీమలకు సమతూకం
- పాటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి బలహీనవర్గాలకు పెద్దపీట.. ప్రాంతాల నడుమ సమతూకం.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారులో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పాటించిన ప్రధాన కొలమానాలు ఇవే!. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచీ బీసీలకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించింది. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. వీరిలో బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ ఉన్నారు. కావలి నియోజకవర్గానికి చెందిన బీద రవిచంద్రయాదవ్ టీడీపీకి తొలినుంచీ విధేయుడిగా ఉంటున్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన రవిచంద్ర

- మిగతా 2వ పేజీలో



# బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర

- ఎగ్జిబిషన్ మైదానంలో మగ్గంపై చీరను నేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- 42 శాతం రిజర్వేషన్లను ఆదిలోనే అడ్డుకునే ప్రయత్నాలు
- అఖిలభారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో బీసీలు ఎదగకుండా, వారికి 42 శాతం రిజర్వేషన్లు అందకుండా ఆదిలోనే అడ్డుకునే కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే అన్ని విధాలా అభివృద్ధి చెందుతారని.. దానితో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్లే ఆయా పార్టీల నేతలు లేనిపోని అపోహలు సృష్టించి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆ ప్రయత్నాలను బీసీలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సమాచారమంతా అధికారికంగా సేకరించినదే. ఇంటి యజమాని ధ్రువీకరణ కూడా తీసుకున్నాం. ఈ సర్వేలో బీసీల జనాభా 56.33 శాతం ఉన్నట్టు తేలింది. గతంలో కేసీఆర్ హయాంలో చేసిన సర్వేలో బీసీల జనాభా 51శాతమే లెక్కించారు. ఇప్పుడు 5.33 శాతం పెరిగింది. కేసీఆర్ సర్వేలో అగ్రకులాల జనాభా శాతం 21శాతం ఉన్నట్టు చెబితే.. మా సర్వేలో 15.28 శాతమేనని తేలింది. ప్రతి కోణంలో సర్వే చేసి గణాంకాలను క్రోడీకరించాం. అసెంబ్లీలో బిల్లు పెడతాం..: బీసీలకు ఇచ్చిన హామీలో భాగంగా

# మనమే చాంపియన్స్

- చాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్
- మూడోసారి టైటిల్ గెలిచిన టీమిండియా
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో విజయం
- రోహిత్ శర్మ అర్ధ సెంచరీ
- రాణించిన నలుగురు స్పిన్నర్లు వరుణ్, జడేజా, కుల్దీప్, అక్షర్


2లో

భారత జట్టు మరోసారి తమ చాంపియన్ ఆటను ప్రదర్శించింది. తొలి మ్యాచ్ నుంచి అన్ని రంగాల్లో ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చిన జట్టు అజేయంగా విజయప్రస్థానాన్ని ముగించింది. అటు బౌలింగ్‌లో, ఇటు బ్యాటింగ్‌లో సమష్టి ఆటతో ఒక్కో ప్రత్యర్థిని పడగొడుతూ వచ్చిన జట్టు తమ స్థాయికి తగ్గ విజయాన్ని అందుకుంది. ఏడాది వ్యవధిలో మరో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టైటిల్‌ను సొంతం చేసుకొని ప్రపంచ క్రికెట్‌పై తమ ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపించింది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమిని పూర్తిగా మరచిపోయేలా కాకపోయినా... ఈ ఫార్మాట్‌లో మరో ప్రతిష్టాత్మక టైటిల్‌ను గెలుచుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2013లాగే ఒక్క ఓటమి కూడా లేకుండా టీమిండియా ట్రోఫీని గెలుచుకోవడం విశేషం.

ఫైనల్లో టాస్ ఓడినా న్యూజిలాండ్‌ను సాధారణ స్కోరుకే పరిమితం చేయడంతోనే భారత్‌కు గెలుపు దారులు తెరుచుకున్నాయి. మన స్పిన్ చతుష్టయాన్ని ఎదుర్కోవడంలో మళ్లీ తడబడిన కివీస్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఛేదనలో రోహిత్ శర్మ దూకుడైన ఆరంభం లక్ష్యాన్ని అందుకునేందుకు తగిన పునాది వేసింది. మధ్యలో కొద్దిసేపు కివీస్ స్పిన్నర్లు ప్రభావం చూపడంతో 17 పరుగుల వ్యవధిలో 3 కీలక వికెట్లు కోల్పోయి కొంత ఉత్కంఠ నెలకొంది. అయితే లక్ష్యం మరీ చిన్నది కావడంతో సమర్థమైన బ్యాటింగ్ లైనప్ తడబడకుండా టీమ్‌ను విజయతీరం చేర్చింది. క్రికెట్‌లో 'మంచి బాలురు'వంటి న్యూజిలాండ్ టీమ్ మరోసారి 'పోరాడి ఓడిన' ముద్రతోనే నిరాశగా నిష్క్రమించింది.

- మిగతా 2వ పేజీలో



# నేటి నుంచే పార్లమెంటు

- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా
- మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు
- నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన

న్యూఢిల్లీ, పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహం లభ్యం

- సొరంగంలో 7 లేయర్ల కింద గుర్తింపు
- టీబీఎం ఆపరేటర్‌గా గురుప్రీత్ విధులు
- స్వస్థలం.. పంజాబ్‌లోని చీమాకలాన్
- 25 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం
- మరో 2 ప్రాంతాల్ని గుర్తించిన జాగిలాలు

2లో



# అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం

- ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు
- ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు
- అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే అవకాశం!

2లో

# మనమే చాంపియన్స్



దుబాయ్: ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ%-%2025ను భారత్ సొంతం చేసుకుంది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లతో పాటు సెమీఫైనల్, ఫైనల్ కలిపి ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఓటమి లేకుండా జట్టు టైటిల్ గెలుచుకుంది. దుబాయ్‌లో ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో మాజీ చాంపియన్ న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. గతంలో భారత్ 2002, 2013లలో కూడా చాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెల్చుకుంది. ఫైనల్లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. డరైల్ మిచెల్ (101 బంతుల్లో 63బీ 3 ఫోర్లు), మైకేల్ బ్రేస్‌వెల్ (40 బంతుల్లో 53 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు చేశారు. అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు సాధించి గెలిచింది. ద‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ రోహిత్ శర్మ (83 బంతుల్లో 76బీ 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగగా... శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 48బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టోర్నీ మొత్తంలో 263 పరుగులు చేసి 3 వికెట్లు తీసిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర ‘ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ’ అవార్డు గెల్చుకున్నాడు.

**మిచెల్ హాఫ్ సెంచరీ...**

కివీస్ ఇన్నింగ్స్‌ను రచిన్ రవీంద్ర (29 బంతుల్లో 37బీ 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా మొదలు పెట్టాడు. పాండ్యా ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టిన అతను షమీ ఓవర్లో మరో రెండు ఫోర్లు బాదాడు. దాంతో ఆరో ఓవర్లోనే భారత్ స్పిన్నర్ వరుణ్‌ను బౌలింగ్‌కు దింపింది. విల్ యంగ్ (23 బంతుల్లో 15బీ 2 ఫోర్లు)ను అవుట్ చేసి అతను ఓపెనింగ్ జోడీని విడదీశాడు. 10 ఓవర్లలో కివీస్ స్కోరు 69 పరుగులకు చేరింది. తన తొలి బంతికే రచిన్‌ను బౌల్డ్ చేసిన కుల్దీప్, తన రెండో ఓవర్లో విలియమ్సన్ (14 బంతుల్లో 11బీ 1 ఫోర్)ను పెవిలియన్ పంపించి ప్రత్య ర్థిని దెబ్బ కొట్టాడు. లాథమ్ (30 బంతుల్లో 14) కూడా ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. ఈ దశలో మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ (52 బంతుల్లో 34బీ 2 ఫోర్లు, 1 సిక్స్) కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే స్పిన్నర్లను ఎదుర్కోవడంలో బ్యాటర్లు బాగా ఇబ్బంది పడటంతో పరుగులు నెమ్మదిగా వచ్చాయి. వరుసగా 81 బంతుల పాటు బౌండరీనే రాలేదు. ఎట్టకేలకు 91 బంతుల్లో మిచెల్ అర్ధ సెంచరీ పూర్తయింది. ఒక వైపు తక్కువ వ్యవధిలో వరుసగా వికెట్లు కోల్పోయినా... ఆఖర్లో బ్రేస్‌వెల్ వేగంగా ఆడటంతో జట్టు స్కోరు 250 పరుగులు దాటింది. చివరి 10 ఓవర్లలో కివీస్ 79 పరుగులు చేసింది. నలుగురు భారత స్పిన్నర్లు కలిపి 38 ఓవర్లలో 144 పరుగులిచ్చి 5 వికెట్లు తీయగా... ఇద్దరు పేసర్లు 12 ఓవర్లలో 104 పరుగులిచ్చి ఒకే వికెట్ తీయడం మన స్పిన్నర్ల ప్రభావాన్ని చూపించింది. ఇన్నింగ్స్ రెండో బంతికే సిక్స్‌తో మొదలు పెట్టిన రోహిత్ తన ఇన్నింగ్స్ ఆసాంతం దూకుడుగా ఆడాడు. నాథన్ స్మిత్ ఓవర్లో అతను 2 ఫోర్లు, సిక్స్ కొట్టాడు. మరో ఎండ్‌లో శుబ్‌మన్ గిల్ (50 బంతుల్లో 31బీ 1 సిక్స్) పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించాడు. 10 ఓవర్లలో స్కోరు 64 పరుగులు కాగా, 41 బంతుల్లోనే రోహిత్ హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు.

# బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. త్వరలో అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తాం. పార్లమెంటులో ఈ బిల్లుకు ఆమోదం తెలిపిన వెంటనే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి ఇవ్వడమంటే

మోదీ మెడ మీద కత్తిపెట్టినట్టే. కచ్చితంగా మన డిమాండ్‌ను ఆమోదించాల్సిందే. బీసీల కోసం ప్రజాప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వస్తే వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతారనే భయం ప్రతిపక్ష పార్టీలకు పట్టుకుంది. బీసీలు ఎదిగితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అందుకే బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు ఆదిలోనే అడ్డుకునే కుట్ర చేస్తున్నాయి. ఈ పరిస్థితులను బీసీలంతా గుర్తించాలి. నన్ను ఎప్పుడైనా కలవచ్చు..: తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి అయ్యాను. ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా కర్తవ్యం. అందుకోసం 24గంటలు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గత ప్రభుత్వంలో సీఎంను కలవాలంటే పెద్ద సాహసంగా ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎప్పుడైనా నన్ను కలవచ్చు. మీ సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చి.. వాటిని పరిష్కరింపజేసుకునే బాధ్యత మీదే. తెలంగాణ సాధన కోసం పోరాడిన పద్మశాలి ముద్దు బిడ్డ కొండాలక్ష్మణ్ బాపూజీని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాగానే.. కేంద్రంతో మాట్లాడి ‘ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేశాం. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం. టైగర్ నరేంద్రకు యూపీఏ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇస్తే... ధృతరాష్ట్రుడి కౌగిలి మాదిరిగా కేసీఆర్ ఆయనను ఖతం చేశారు. కులవృత్తిపై ఆధారపడిన పద్మశాలీలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను మహిళలు కట్టుకోలేదు. అవి పొలాల దగ్గర కట్టడానికే పనికి వచ్చాయి. అందుకే అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీ ఆపివేశాం. మహిళా సంఘాల్లోని వారికి మంచి చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. రూ.600 కోట్ల విలువైన 1.30 కోట్ల చీరల ఆర్డర్లను నేతన్నలకు ఇస్తున్నాం. తెలంగాణ పద్మశాలీలు ఇతర రాష్ట్రాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రూ.కోటితో షోలాపూర్‌లో పద్మశాలీల ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తాం..” అని సీఎం రేవంత్ వెల్లడించారు.

**చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేస్తున్నాం: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ బడ్జెట్‌లోనే వారి రుణాలను మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజల కష్టాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పద్మశాలీలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు వినూత్న పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు.

సీఎం రేవంత్ తొలుత ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అక్కడ సిద్ధం చేసిన చేనేత మగ్గంపై చీర నేశారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధా రాణి, అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం ప్రతినిధులు అంబటి శ్రీనివాస్, మురళీధర్, గడ్డం జగన్నా థం, కన్నెగట్ల స్వామి, టీపీసీసీ చేనేత విభాగం అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్, మచ్చ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు. ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు. ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహం లభ్యం

మహబూబ్‌నగరం :ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మందిలో.. 16 రోజుల సహాయక చర్యల తర్వాత ఒకరి మృతదేహం లభ్యమైంది. మృతుడిని ర్యాబిన్స్ ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్‌గా గుర్తించారు. ఆయన స్వస్థలం పంజాబ్‌లోని చీమాకలాన్. కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ డాగ్స్ గుర్తించిన చోటే.. గురుప్రీత్ మృతదేహం లభ్యమైంది. శనివారం రాత్రి సహాయక బృందాలకు ఓ చేయి కనిపించగా.. కాంక్రీట్ మాదిరిగా గట్టిపడ్డ మట్టిలోంచి.. దెబ్బతినకుండా మృతదేహాన్ని తీసేందుకు సహాయక బృందాలు సుమారు 12 గంటల పాటు శ్రమించాయి. మృతదేహం నిలువున ఉన్నట్లు గుర్తించి, 12 అడుగుల మేర తవ్వకాలు జరిపాయి. టీబీఎంకు చెందిన వ్యర్థాలను సైతం.. ఏడు లేయర్ల మేర తొలగించాక, గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభ్యమైంది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు మృతదేహాన్ని తీయగా.. 6 గంటలకు టన్నెల్ నుంచి బయటకు తీసుకువచ్చి, పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆదివారం అర్ధరాత్రే పోస్టుమార్టం ప్రక్రియ పూర్తవ్వగా.. మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించారు. గత సోమవారం నుంచి గాలింపును తీవ్రతరం చేయగా.. జీపీఆర్ రాడార్లు, ఆక్వా-ఐ యంత్రాలు, స్నిఫర్ డాగ్స్, కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ శునకాలను వినియోగించారు. జీపీఆర్ గుర్తించిన ఐదు ప్రాంతాల్లో కొన్ని చోట్ల తవ్వకాలు జరిపినా.. గల్లంతైన వారి ఆచూకీ లభించలేదు. గురువారం రంగంలోకి దిగిన క్యాడవర్ డాగ్స్ రెండు ప్రాంతాలను గుర్తించాయి. వాటిల్లో ఓ ప్రాంతం ప్రమాద స్థలికి చేరువలో ఉంది. సింగరేణి, ర్యాట్ మైనర్లు చెరో ప్రాంతంలో తవ్వకాలు జరిపారు. శనివారం రాత్రి ఓ చేయి ఉన్నట్లు ఎన్‌డీఆర్ఎఫ అసిస్టెంట్ కమాండెంట్ హరీశ్ గుర్తించడంతో.. తవ్వకాలు జరిపారు. ఈ ప్రాంతం టన్నెల్‌లో 13.8 కిలోమీటర్ల దూరంలో.. టీబీఎంకు 50 మీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మరో ప్రాంతం టీబీఎంకు 16 మీటర్ల దూరంలో ఉంది. ఆదివారం ఈ శునకాలు మరో రెండు ప్రాంతాలను గుర్తించాయి. ఈ మూడు చోట్ల తవ్వకాలు కొనసాగుతున్నాయి. అయితే.. ఈ ప్రాంతం సున్నితంగా ఉందని సింగరేణి మైనర్లు చెబుతున్నారు. ఈ 3 ప్రాంతాలు టీబీఎం నుంచి 10-16మీటర్ల దూరంలో ఉన్నాయి. అక్కడ ఊట నీటిని తొలగిస్తుండగా.. మిగతా మట్టి కాంక్రీట్ మాదిరిగా గట్టిగా తయారవుతూ తవ్వకాలకు ఆటంకంగా మారిందని వివరిస్తున్నారు. దీంతో.. సహాయక బృందాలపై పైనుంచి మట్టి పెళ్లలు కూలకుండా ఉండేందుకు దుంగలను తెప్పించారు. వీటిని సపోర్ట్‌గా వినియోగించి, తవ్వకాలు జరుపుతారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మూడు ప్రాంతాల్లో 15 అడుగుల మేర మట్టిని తవ్వాల్సి ఉందని అధికారులు చెప్పారు.

# బీసీలకు పెద్దపీట!

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా చేశారు. జిల్లాలో నాయకుల మధ్య ఎన్ని విభేదాలున్నా రవిచంద్ర విషయంలో అందరి నడుమ ఏకాభిప్రాయం ఉంటుంది. అందరినీ కలుపుకొని వెళ్లడం.. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా పనిచేయడం బీద రవిచంద్రను ఎమ్మెల్సీ రేసులో విజయం సాధించేలా చేశాయి. 2015లో ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసిన రవిచంద్రకు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు.

**బలమైన గళం వినిపించేందుకు**

పార్టీలో యువరక్తాన్ని తీసుకురావాలన్న ఆలోచనతోపాటు ఎస్సీ మహిళకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో శ్రీకాకుళానికి చెందిన కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీ అవకాశం దక్కింది. మండలిలో వైసీపీకి ఆధిక్యం ఉండటం.. వారి తరఫున గట్టిగా మాట్లాడే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ధీటుగా ఎదుర్కోవాలంటే టీడీపీ నుంచి బలమైన గళాన్ని వినిపించే వారు ఉండాలన్న ఉద్దేశంతో ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. గ్రీష్మ గత ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం టికెట్ ఆశించారు. గ్రీష్మ తల్లి ప్రతిభా భారతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులపై గ్రీష్మ విరుచుకుపడిన తీరు.. ఒంగోలులో నిర్వహించిన మహానాడులో వైసీపీ నాయకులను సవాల్ చేస్తూ తొడకొట్టిన తీరు ఆమెను పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా నిలిపాయి. 2017లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన గ్రీష్మ రాజాం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా చేశారు. పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కూటమి అధికారంలోకి రాగానే గ్రీష్మను ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్‌గా నియమించారు. తాజాగా ఆమెకు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చారు.

**ఆశావహులకు బుజ్జగింపులు**

ఎమ్మెల్సీ టికెట్ల కోసం ఈసారి భారీ సంఖ్యలో ఆశావహులు క్యూ కట్టారు. అయితే 3 స్థానాలే అందుబాటులో ఉండటంతో అందరికీ అవకాశం కల్పించడం సాధ్యం కాలేదు. ఇదే విషయాన్ని పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ద్వారా ఆశావహులకు చెప్పించారు. ఆదివారం సాయంత్రమే ఆయన పిఠాపురానికి చెందిన ఎస్వీఎస్ఎన్ వర్మకు ఫోన్ చేసి పరిస్థితిని అర్థం చేసుకోవాలని, 2027లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని పార్టీ అధినేత మాటగా చెప్పమన్నారని తెలిపారు. మాజీ మంత్రి కేఎస్ జవహర్, సీనియర్ నేతలు దువ్వారపు రామారావు, టీడీ జనార్దన్, గురజాల మాల్యాద్రి, తదితరులకు కూడా పల్లా ఫోన్ చేసి ఈసారికి సర్దుబాటు చేయలేకపోతున్నట్లు చంద్రబాబు మాటగాచెప్పారు. పొత్తు ధర్మంలో భాగంగా జనసేన, బీజేపీలకు 2 సీట్లు సర్దుబాటు చేసిన నేపథ్యంలో 2027 వరకు వేచి ఉంటే తప్పకుండా న్యాయం చేస్తామని వివరించారు. కాగా, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, బుద్ధా వెంకన్న, కొమ్మాలపాటి శ్రీధర్ వంటి నేతలు కూడా ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. వారందరినీ పార్టీ పెద్దలు బుజ్జగించనున్నారు.

# అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం

హైదరాబాద్ : కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ (సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది. తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిథ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు. తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు.

3
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
సోమవారం 10 -3-2025

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి




కనిగిరి అస్రం ప్రతినిధి: సీఎం సహాయనిది నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్ లో కనిగిరి నియోజక పరిధిలోని పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూనియోజకవర్గంలో పలుచోట్ల పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో సైతం నిరుపేదలు వారి వైద్య ఖర్చుల కొరకు సీఎం సహాయ నిధిని అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సహాయ నిధి కోసం దరఖాస్తులు చేసుకునేందుకు తన కార్యాలయంలో సిబ్బందిని సైతం నియమించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 20 మంది లబ్ధిదారులకు 15, 58 ,663 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. టిడిపి ప్రభుత్వం పేదల కోసం కార్పొరేషన్ రుణాలను సైతం అందజేస్తుందని అర్హులను గుర్తించి వారికి అవి అంధ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## దామచర్ల ను మర్యాద పూర్వకంగా కలసిన రవిచంద్ర

విజయవాడ అస్త్రం ప్రతినిధి : విజయవాడ లోని ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ను ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రకటించిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ తెలుగు యువత అధ్యక్షులు, ఎమ్మెల్సీ గా బీద రవిచంద్ర యాదవ్ ను ప్రకటించడంతో ఆయన విజయవాడలోనే ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య నూతన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దామచర్ల సత్య వెంట మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ఉన్నారు.

## చిరు వ్యాపారులకు చేయూత

### మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సహాయం




సింగరాయకొండ : అస్త్రం ప్రతినిది: సింగరాయకొండ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో, మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు మద్దతుగా ఉచిత తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మలినేని లక్ష్మయ్య, చిరు వ్యాపారి లక్ష్మమ్మకు వ్యాపారం కొనసాగించేందుకు అవసరమైన తోపుడు బండిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ, మలినేని విద్యాసంస్థల ద్వారా అనేక మంది విద్యావంతులను తీర్చిదిద్దిన తాము, ఇప్పుడు మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు సహాయ కార్యక్రమాలనుకొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.మలినేని ట్రస్ట్ కార్యదర్శి కోటపాటి నారాయణ మాట్లాడుతూ, ఇప్పటివరకు ట్రస్ట్ నలుగురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఉచితంగా అందించిందని, దీనివల్ల పేదలకు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగడానికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవతా సింగరాయకొండ కమిటీ సభ్యులు విశ్రాంత ఎంఈఓ మహంకాళి నరసింహ రావు, పాకల కోటేశ్వరరావు, గంజి సుబ్బారావు, సుధాకర్ రెడ్డి, బక్కమంతుల వెంకటేశ్వర్లు, ఎం.వి. రత్నం, హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ట్రస్ట్ తీసుకుంటున్న చర్యలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని సభ్యులు అభిప్రాణి వ్యక్తపరిచారు.

## రిత్విక్ రెడ్డి మృతదేహానికి ఘన నివాళులు



కనిగిరి అస్త్రం ప్రతినిధి : రిత్విక్ రెడ్డి మృతదేహానికి కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతలూరి ప్రకాశం ఘనంగా నివాళులు అర్పించారు. కనిగిరి మండలం చాకిరాల గ్రామ కాపరస్తులు కళ్ళు రాఘవ రెడ్డి కుమారుడు రిత్విక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వెల్లి మృతుదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూరసాని నర్సారెడ్డి రెడ్డి, గంజి వెంకటేశ్వర్లు, గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కళ్ళు శ్రీను నాయకులు పాల్గొన్నారు.

# వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు





కందుకూరు అస్త్రం ప్రతినిధి : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూఆదివారం వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం లో ఆదివారం ఉదయం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా సంవత్సరాల నుంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని కోరారని, తమ సభ్యులు ఆయా గ్రామాల్లో పర్యటించి త్వరలో వాటర్ ప్లాంట్ లు ఏర్పడే విధంగా కృషి చేస్తారని మరియు వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా ట్రస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు.ఈ నెల 23న ఆత్మకూరు నియోజకవర్గం లో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంపీ మరియు నియోజకవర్గంలో వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేస్తున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలు లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ ద్వారా కుల మతాలకు అతీతంగా పేద పిల్లలను చదివించటం, నిరుద్యోగులకు బాసటగా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం , నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం చీమకుర్తి రాంనగర్ ప్రాంతంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ నగర్ ఒకటి, రెండు లైనులకు మంచినీటి పబ్లిక్ టాప్ లు లేవని,పైపులైన్ ఉన్నా నీరు రావట్లేదని, హై వోల్టేజ్ విద్యుత్తు లైను ఇల్ల మధ్యలోగుండా వెళ్ళటం వల్ల ఇబ్బందులు పడతున్నారని ఆ లైన్ మార్చాలన్నారు. విద్యుత్ బిల్లులుఎక్కువ గా వస్తున్నాయని, ధరల భారంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మండల నాయకులు సిహెచ్ కొండయ్య, కనకరాజు,బి ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

## గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై వైఎస్ జగన్ సంతాపం



ప్రముఖ సంగీత విద్వాంసులు, శాస్త్రీయ సంగీత గాయకుడు, స్వరకర్త గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై మాజీ ముఖ్యమంత్రి, వైఎ?స్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గరిమెళ్లకు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసుడిగా బాలకృష్ణ ప్రసాదు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు వైఎస్ జగన్. సంగీత విద్వాంసుడిగానే కాకుండా ప్రముఖ సంకీర్తనాచార్యులు తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తలనకు స్వరకల్పన చేసి.. అన్నమాచార్యుల వారి సంగీత, సాహిత్యాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు వైఎస్ జగన్.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
సోమవారం 10 -3-2025

# విగ్రహ ప్రతిష్ట వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు





చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం మండలం శీలం వారి పల్లి గ్రామంలో విశ్రాంత ప్రత్యేక కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి కి గ్రామ ప్రజలు ఆలయ పెద్దలు స్వాగతం పలికారు వేద పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కుటుంబ సభ్యులు ఆలయ పెద్దలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి లను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి




విజయవాడ అస్త్రం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గా సిరిగిరి గోపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం బాధ్యత అప్పగించిన పార్టీ అధినేతకు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమల సురేష్ ,ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ చేవి రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భైరవకోనను సందర్శించిన అడిసినల్ ఎస్పీ



చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రం భైరవకోనలోని భైరవేశ్వర స్వామి త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని నగరేశ్వర స్వామిని బాపట్ల అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండు రంగా విటలేశ్వర రావు రిటైర్డ్ రెవిన్యూ డివిజనల్ అధికారి నాగబాబు ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ సందర్శించి పూజలు చేశారు.భైరవకోన ఆలయ కార్యనిర్వహణాధికారి డి వంశీకృష్ణ రెడ్డి ముప్పాళ్ల శ్యాంసుందర్ రాజు సూచనల మేరకు ఆలయ అర్చకులు అభిషేకంపూజలు,కుంకుమార్చన పూజలు చేసి దేవస్థానం శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్చక బృందం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాయితీ రుణాలు మంజూరుకు కృషి చేస్తా



## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ప్రతి కుటుంబం ఆర్థిక ఎదుగుదలకు తగిన ప్రోత్సాహాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఆ రుణాన్ని ఒక వ్యక్తికి లేదా వ్యక్తుల సమూహం (గ్రూపులకు) అందజేస్తామన్నారు. దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. ఆయన ఆదివారం రైవాడ అతిథి గృహంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. ఇందులో భాగంగా దేవరాపల్లి మండలాన్ని నాటు కోళ్లు పెంపక మండలంగా ప్రయోగాత్మకంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వమే 45 నుంచి 50 శాతం రాయితీ ఇస్తుందన్నారు. మిగతా పెట్టుబడి సొమ్మును ఆరు శాతం స్వల్ప వడ్డీ పై ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చి లబ్ధిదారుడికి సమకూరుస్తుందన్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయంతో పెంచిన నాటు కోళ్లను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అలాగే కె.కోటపాడు మండలాన్ని ఉద్యానవనం హబ్ గా తయారు చేయాలని సంకల్పించామన్నారు. ఈ మండలంలో కూరగాయల పెంపకం, పువ్వులు పెంపకాన్ని ప్రోత్సహిస్తామన్నారు. 10వ తరగతి, ఆ పైబడిన ఉత్సాహవంతులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అందులో కొంతమందిని ఎంపిక చేసి బెంగళూరులో జరిగే ప్రత్యేక శిక్షణకు పంపిస్తామన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి మండలంలో రెండు పంచాయతీలను గుర్తించి సేంద్రీయ వ్యవసాయం ద్వారా పంటలు పండించే రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందజేస్తుందన్నారు. ఈ విధానం విజయవంతం అయితే ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

**డ్రిప్ కి త్వరలో పచ్చ జెండా**

డ్రిప్పు పథకం ద్వారా రైవాడ జలాశయం అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పునర్ఘటించారు. అతి త్వరలో 336 కోట్లు మంజూరు చేసి తీరుతామన్నారు. ఈ రుణాన్ని ఏ బ్యాంకు తక్కువ వడ్డీతో ఇస్తుందో ఆ బ్యాంకు ద్వారా తీసుకునే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ నెలాఖరులోగా దీనిపై స్పష్టత వస్తుందన్నారు.

**5వ షెడ్యూల్డ్ పై అసెంబ్లీలో చర్చిస్తా**

మైదాన ప్రాంతం గిరిజనులను ఐటిడిఏలో విలీనం చేసే అంశంపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. 75 ఏళ్ల నుంచి మైదాన ప్రాంత గిరిజనులు ఎదురుచూస్తున్న ఈ సమస్యను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమన్నారు. దీనిపై సమగ్ర నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరిందన్నారు . ఈ విషయమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గవర్నర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.

**13న చీడికాడలో విశ్వకర్మ యోజనపై సమావేశం**

విశ్వకర్మ యోజన పథకంతో పాటు ఫెషరీస్ నేషనల్ లైవ్ స్టాక్ కమిషన్ ఫండ్ పై ఈనెల 13న చీడికాడలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే బండారు తెలిపారు . స్థానిక జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సమావేశంలో నాలుగు మండలాల అధికారులు ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ సర్పంచ్ పెద్దాడ వెంకటరమణ, గంధం జగన్నాథం, కడిమి నాగేశ్వరరావు, దొగ్గ దేముడు నాయుడు, బంధం అప్పలరాజు, సామాల నాయుడు పాల్గొన్నారు.

# శీలం వారి పల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో విశ్రాంత ప్రత్యేక కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ విమాన శిఖర గరుడ ధ్వజస్తంభ ప్రతిష్ట రాజగోపుర ప్రతిష్ట మహా పూర్ణహుతి కుంభ ప్రదక్షిణం జీవ కళావాహనం గోదర్శనం కుంభ దర్శనం కన్యాదర్శనం నీరజనం సర్వదర్శనం మహోత్సవ కార్యక్రమంలు ఘనముగా నిర్వహించారు వేదమంత్రాలు నడుము ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది వేద పండితులు వేదమంత్రాలు నడుమ పూజా కార్యక్రమాలను టీటీడీ గోల్డ్ మెడలిస్ట్ శ్రీమాన్ నారాయణం వెంకట రమణ దీక్షితులు బృందంచే విజయవంతంగా



పూర్తి చేశారు అదేవిధంగా గ్రామంలోని గ్రామస్తులు బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు సుప్రభాత సేవతో ప్రారంభించి వేద పండితులు నవగ్రహ పూజతో పాటు హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు విగ్రహ ప్రతిష్ట రాజగోపుర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము ఘనంగా నిర్వహించారు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నాదస్వర మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కంకణ ధారణ నూతన యజ్ఞోపవిత సమర్పణ జిలకర్ర బెల్లం మాంగళ్య ధారణ తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు భక్తులకు వేద ఆశీర్వచనాలు శేష వస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు విజయ దంపతులు కుమారుడు సాయి అభినయ్ భార్గవి దంపతులు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .